



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం 19 ఆగస్టు 2025 పేజీలు 05


వంట సాగుకు అవసరమైన యూరియాను

# ప్రణాళికబద్ధంగా రైతులకు అందించాలి

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో వంట సాగుకు అవసరమైన యూరియా ప్రక్కదారి పట్టకుండా ప్రణాళికబద్ధంగా రైతులకు అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులతో యూరియా నిల్వలు, సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత నిస్తూ రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న యూరియాను వ్యవసాయ సాగుకు అవసరం మేరకు ప్రణాళికబద్దంగా రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.




ప్రస్తుతం జూలై, ఆగస్టు మాసాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున యూరియా వాడకం పెరిగిందని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వలు ఈ నెల ఆఖరు వరకు అవసరం మేరకు పొదుపుగా రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు తమ జిల్లాలోని ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను తనిఖీలు చేసి, ప్రతి రోజు స్టాకు వివరాలను సమర్పించాలని, యూరియా ప్రక్క దారి పట్టకుండా జిల్లాలో టాస్క్ ఫోర్స్ కమిటీలను నియమించి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డీలర్ల షాపులలో నిల్వలు, ధరల వివరాలు ప్రదర్శించాలని, కొనుగోలు చేసిన రైతులకు సంబంధిత రశీదు తప్పకుండా జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. (మిగితా..2లో)

# వ్యవసాయ సాగు కొరకు

## రైతుకు తోడ్పాటు అందించాలి

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఆగస్టు 18, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో వ్యవసాయ సాగు కొరకు రైతుకు తోడ్పాటు అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల




నాగేశ్వర్ రావు అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులతో యూరియా నిల్వలు, సరఫరా, ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ( మిగితా...2లో )

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు

**ఆదిలాబాద్, ఆగస్టు18,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి సోమవారం పూలమాల వేసి ఘనంగా కలెక్టర్ నివాళులు



అర్పించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న క్రూరమైన మొగల్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి,తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ధీరుడు రాజ్యాధికారంలో అన్ని వర్గాలు భాగస్వామ్యం కావాలని, ఆనాటి కాలంలోనే పోరాడిన ధీరుడు. సర్దార్ పాపన్న గౌడ్ అని కొనియాడరు.

రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా

# పటిష్ట చర్యలు చేపట్టాలి .. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆయన హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పత్తి, సోయా, వరి, మొక్కజొన్న వంటి పంటలకు ఆగస్టు నెలలో యూరియా అవసరం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రతిరోజూ యూరియా పంపిణీపై రిపోర్ట్ అందజేయాలని, ఎరువుల పంపిణీలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా విజిలెన్స్ మానిటరింగ్ కఠినంగా చేపట్టాలని మంత్రి ఆదేశించారు. యూరియా కొరత రాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ




చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో యూరియా కొరతలేదని, రైతులకు అవసరమైన ఎరువులు తగినంతగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డైవర్షన్ జరగకుండా బార్డర్ చెక్ పోస్టుల వద్ద పోలీస్, నిరంతరం పర్యవేక్షణ జరుగుతోందని చెప్పారు. రైతులకు ఎరువులు సులభంగా అందేలా షాపులను ఉదయం నుంచే తెరిచి ఉంచుతున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, సిపిఒ జీవరత్నం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఆగస్టు18,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సుందిళ్ల నరేందర్, సుందిళ్ల రాజమ్మ, సుందిళ్ల సులోచనలు తమ కుటుంబ పెద్ద పేరిట నస్పూర్ శివారులో గల భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. (మిగితా..2లో )



## మహనీయుల ఆశయ సాధనకు ఐకమత్యంతో కృషి చేద్దాం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్,ఆగస్టు 18, సూర్య మేజర్ న్యూస్ :**

మహనీయుల ఆశయ సాధనకు ఐకమత్యంతో కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, గౌడ సంఘాల నాయకులు, వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులకు కలిసి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయిల ఆగడాలను పండుకొని ఎదిరించిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సౌకర్యాలు లేని రోజులలో సొంతంగా సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బహుజనుల కొరకు పోరాటాలు చేశారని తెలిపారు. ఇలాంటి మహనీయుల ఆశయ సాధనకు మనమందరం ఐకమత్యంతో ముందుకు సాగాలని, ప్రజల సంక్షేమానికి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, నాయకులు అజ్మీర శ్యామ్ నాయక్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, వెనుకబడిన తరగతుల సంఘాల ప్రతినిధులు రమేష్, ప్రణయ్, వివిధ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వంట సాగుకు అవసరమైన యూరియాను ప్రణాళికబద్ధంగా రైతులకు అందించాలి

## - రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు

**మొదటి పేజీ తరువాయి...**



జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2 వేల 692 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం కంటే ఈసారి 500 మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా రైతులకు అందించడం జరిగిందని తెలిపారు. యూరియా అయిపోతుందనే అవాస్తవ సమాచారంతో జిల్లాలోని కోటపల్లి, చెన్నూర్ ప్రాంతాలలో నెలకొన్న పరిస్థితిని ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించడం జరుగుతుందని, అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో టాస్క్ఫోర్స్ టీమ్ను ఏర్పాటు చేసి, సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి యూరియా అక్రమ రవాణా జరుగకుండా విస్తృత తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ, సహకార శాఖ, ఇతర అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని రైతులు, సాగు అవుతున్న భూమి విస్తీర్ణం, వంట సాగు రకం పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు, జిల్లా సహకార అధికారి రవీంద్రరావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**



కాసిపేట మండలం పెద్దనపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన సఫియా, అబ్దుల్ బి తాము ప్రభుత్వ జి.ఓ.59 ప్రకారం తమ భూమి క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకుని, ప్రభుత్వ రుసుము చెల్లించామని, పట్టా మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి, సుబ్బారావు పల్లి గ్రామానికి చెందిన హనుమాండ్లు తమ కుటుంబం గత 50 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిలో తాను 25 సంవత్సరాల క్రితం టేకు చెట్లు నాటి సంరక్షించానని, వాటిని తొలగించి వ్యవసాయ సాగు చేసుకునేందుకు అనుమతులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ మాజీ సర్పంచ్ మంద అనిత తన దరఖాస్తులో తమ గ్రామంలోని ఎర్రకుంట చెరువు పై ఆధారపడి రైతులు, మత్స్యకారులు జీవించేవారని, కొంతమంది రియల్ ఎస్టేట్ వారు అక్రమంగా చెరువుకి గండి కొట్టి భూముల ఆక్రమణకు పాల్పడడంతో ఎంతో నష్టం జరుగుతుందని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి చెరువు పునరుద్ధరించి రైతులను, మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం డోంగర్ గావ్ గ్రామానికి చెందిన వైశాలి తన కుమారుడు ఇచ్చోడలోని గురుకుల బాలుర పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడని, తనని జిల్లాలోని కాసిపేట/ ఇతర గురుకులాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దూట లక్ష్మణ్ తాను గతంలో కొనుగోలు చేసిన భూమికి భూ భారతి చట్టం ప్రకారం పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అర్జీ దారిలో నుండి వచ్చిన దరఖాస్తులను

# తర్వాత గతిన పరిష్కరించాలి

### - ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్తా

**ఉట్నూర్,ఆగస్టు18, సూర్య మేజర్ న్యూస్ :**

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు .సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించారు.ఉట్నూర్ మండలం రాజు గూడ



గ్రామానికి చెందిన రాథోడ్ వికాస్ తనకి ల్యాప్ ట్యాప్ మంజూరు కొరకు,ఉట్నూర్ మండలం ఐటీడీఏ కార్యాలయ డిడి విభాగంలోని 4వ తరగతి ఉద్యోగస్తులు ఏకరూప దుస్తులు ఇప్పంచమని , మందమర్రి మండలం మందమర్రి గ్రామానికి చెందిన అమృత తనకు ఆర్ఓ.ఎఫ్ఆర్ పట్టా ఇప్పించమని , ఇచ్చోడ మండలం దుబాయ్ పెట్ గ్రామానికి చెందిన మిశ్రమ మహేందర్ తనకు ఏదైనా ఉద్యోగం కల్పించమని, ఉట్నూరు మండలం ఉమ్రి గ్రామానికి చెందిన ఆత్రం అయ్యుబాయి తనకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కల్పించమని, జైనూర్ మండలం శివనూర్ గ్రామానికి చెందిన ధనుష్ గురుకులం కళాశాలలోని అడ్మిషన్ ఇప్పించమని కోరారు, పింఛన్,ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు అధికారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

### మా భూమి విషయంలో మాకు ప్రాణహాని ఉంది

**కాసిపేట, ఆగస్టు 18, సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట మండలంలోని కాసిపేట గ్రామ పంచాయతీ శివారులో గల సర్వే నెంబర్ 213 లో గల రెండు ఎకరాల మా భూమికి సంబంధించి మాకు ప్రాణహాని ఉందని జనప అల్లిక అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కాసిపేట మండల కేంద్రంలోని కాసిపేట ప్రెస్ క్లబ్ భవనంలో బాధిత మహిళ జనప అల్లిక, ఆమె కుటుంబ సభ్యులు, స్థానిక గ్రామస్తులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనప అల్లిక మాట్లాడుతూ మా భూమికి సంబంధం లేని మల్లమ్మ అనే మహిళా మాపై చేసిన ఆరోపణలు అవాస్తవమని, మా భూమికి సంబంధం లేని వారికి స్థానిక నాయకులు కుర్మ నర్సయ్య, లంక లక్ష్మణ్ ప్రోద్భలంతో మా భూమి పైకి దాడులు చేస్తున్నారన్నారు. భూమి గొడవకు సంబంధం లేని మా గ్రామ పెద్ద మనుషులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్, స్థానికులు రత్నం లక్ష్మణ్, గోమాస సుధాకర్, కవితలపై కావాలని వారిపై తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. అబద్దాల ఆరోపణలు చేస్తే అబద్దాలు నిజాలు కావన్నారు. పూర్తిగా ఆ భూమి మాకు సంబంధించిందని, పత్రాలు, మోక మేమే ఉన్నామన్నారు. డబ్బుల కోసం మల్లమ్మ అనే మహిళను వాడుకొని భూమయ్య అనే వ్యక్తి భూమిని ఆక్రమించాలని చూస్తున్నారన్నారు. మమ్మల్ని చంపడానికి ప్రయత్నం చేస్తున్నారని, మాకు ప్రాణ హాని ఉందన్నారు. న్యాయంగా మాకు అన్ని ఉన్నా భయందోళన సృష్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



### వ్యవసాయ సాగు కొరకు రైతుకు తోడ్పాటు అందించాలి

#### - రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం పంటల సాగుకు తోడ్పాటు అందించడంలో భాగంగా యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం జూలై, ఆగస్టు మాసాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున యూరియా వాడకం పెరిగిందని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వలు ఆగస్టు మాసం చివరి వరకు యూరియాను పొదుపుగా రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న నిల్వలను తనిఖీలు నిర్వహించి ప్రతి రోజు స్టాకు వివరాలను సమర్పించాలని, యూరియా పక్క దారి పట్టకుండా జిల్లాలో టాస్క్ ఫోర్స్ కమిటీలను నియమించి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్.పి. కాంతిలాల్ సుభాష్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 1 వేయి 300 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, వారం రోజుల వరకు సరిపడ ఉన్న యూరియాను ప్రాధాన్యత ప్రకారంగా రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొమురంభీం ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో ను బట్టి ప్రాజెక్టు గేట్లు తెరిచి దిగువకు నీటిని వదలడం జరుగుతుందని, ఈ క్రమంలో దిగువ ప్రాంతాల ప్రజలకు ప్రమాద హెచ్చరిక జారీ చేసి ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజల రక్షణ దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా సహకార శాఖ అధికారి బిక్కు, మార్కెటింగ్ శాఖ అధికారి అశ్వక్ హుస్సేన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వరద నీరు నివాసాలలోకి

# రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**రెబ్బెన,ఆగస్టు 18, సూర్య మేజర్ న్యూస్ :**



భారీ వర్షాల కారణంగా వరద నీరు నివాస ప్రాంతాలకు చేరకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో గల ఎన్.టి.ఆర్. కాలనీ, రెబ్బెన గ్రామంలో పర్యటించి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల రక్షణ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వర్షపు నీరు ఇళ్లలోనికి రాకుండా తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, కాలువలలో పూడిక తీయాలని, వరద నీటి ప్రవాహ మార్గంలో చేయవలసిన మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, ప్రజలకు త్రాగునీటిని అందించాలని తెలిపారు. క్లోరినేషన్ పనులు, బ్లీచింగ్, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ పిచికారి సకాలంలో చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భారీ వర్షంలో సైతం చెట్లను తొలగించిన గ్రామపంచాయతీఅధికారులు.

**సిర్పూర్ (టి) సూర్య మేజర్ న్యూస్:**

మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సిర్పూర్ మండలం నుండి గిరిజన గ్రామీణ చీలపల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై భారీ చెట్టు,



విద్యుత్ తీగలపై పడిపోవడంతో, రాకపోకల నుంచి పోవడంతో పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడింది,సిర్పూర్ మేజర్ గ్రామపంచాయతీ ఈవో తిరుపతి సిబ్బందితోపాటు భారీ చెట్టును, తొలగించారు. ఉదయం నుండి ఏడ తరపున భారీ వర్షం లో సైతం అధికారులు రవాణా సౌకర్యంతో పాటు విద్యుత్ సమస్యను పరిష్కరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

### మొఘల్ పాలనకు వ్యతిరేకంగా

# పోరాడిన యోధుడు పాపన్న గౌడ్

### - మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్

**జన్నారం, ఆగస్ట్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

సర్దార్ సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో మొఘల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడని మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి బాలసాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. 375వ పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్




జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలసాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాలకుల అణచివేతకు, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల హక్కుల కోసం నిలబడిన ధైర్యశాలి పాపన్న గౌడ్ అని, అలాంటి వ్యక్తి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. అలాగే మండల గౌడ సంఘం అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల ప్రజల ఆత్మగౌరవం కోసం, వారి హక్కుల సాధన కోసం చేసిన పోరాటాలు అద్భుతమని అన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు సిటిమల భరత్ కుమార్ లు మాట్లాడుతూ పాపన్న గౌడ్ కిలాసపూర్ గ్రామంలో జన్మించి చిన్నతనం నుంచే పాలకుల అన్యాయాలను గమనించి వాటిపై పోరాడాలని నిర్ణయించుకున్నారని, కొంతమంది సైనికులను కూడగట్టుకొని గోల్కొండ కోట సమీపంలో ఉన్న షాపూర్ కోటను స్వాధీనం చేసుకుని ఒక స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారని అన్నారు. నిజాం పాలనపై తిరుగుబాటు చేసి ప్రజల పక్షాన నిలబడి వారిలో స్వాతంత్ర స్ఫూర్తిని రగిలించారన్నారు. ఈ జయంతి వేడుకల్లో గౌడ సంఘం మంచిర్యాల డివిజన్ అధ్యక్షులు వల్లాల నర్సాగౌడ్, పొనకల్ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు గాజుల లింగన్న గౌడ్, మూల నారాయణ గౌడ్, తనుగుల చిన్న గౌడ్, కొండా శ్రీనివాస్ గౌడ్, మెరుగు సత్యా గౌడ్, బత్తిని నాగన్న గౌడ్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడిపల్లి ఇందయ్య, పట్టణ అధ్యక్షులు దుమ్మల రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘ స్థలంపై కబ్జా - మహిళల వినతి

**జైపూర్, ఆగస్టు 18 సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండల కేంద్రంలోని మహిళా సంఘానికి కేటాయించిన స్థలాన్ని కాపాడాలని, ఆక్రమణదారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని 300 మంది మహిళా సంఘ సభ్యులు సోమవారం తహసిల్దార్ వనజ రెడ్డికి వినతిపత్రం అందించారు. సంఘం అధ్యక్షురాలు మద్దుల సునీత, ప్రధాన కార్యదర్శి జోష్ణ, సభ్యులు దీపిక, శకుంతల, రఫియా తదితరులు మాట్లాడుతూ గతంలో అప్పటి ఎమ్మెల్యే ఆదేశాలతో 152 సర్వే నెంబర్లో మహిళా భవనం నిర్మాణానికి స్థలం కేటాయించబడిందని. అయితే ఇప్పుడు కొందరు వ్యక్తులు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి, గోదావరిఖని చెందిన రామస్వామితో భూమిని కొనుగోలు చేశామని చెప్పి ఆగస్టు 14న నిర్మించిన జెండా గద్దెను కూడా ధ్వంసం చేశారని ఆరోపించారు ప్రభుత్వ రికార్డులను పరిశీలించి, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, జైపూర్ గ్రామ సంఘ స్థలంలో మహిళా ఇందిరా భవన్ నిర్మించాలంటూ వారు తహసిల్దార్ వనజ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని కూడా మహిళలు కోరారు.



### బహుజనుల సంక్షేమం కోసం పోరాడిన మహనీయుడు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ... జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఆగస్టు 18, సూర్య మేజర్ న్యూస్ :**

బహుజనుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహుజనుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, పీడితులు ఏకమై ఎదురు తిరిగితే రాజ్యాధికారం



సాధించవచ్చని ప్రజలను చైతన్య పరచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. కుల, మత, వర్ణ విభేదాలు లేని సమాజం కోసం పోరాడేందుకు సొంత సైన్యాన్ని సిద్ధం చేసుకుని బహుజన రాజ్య స్థాపన చేశాడని తెలిపారు. సామాజిక న్యాయం కోసం, దోపిడీ వ్యవస్థ నిర్మూలన కోసం, మొగలాయిలను ఎదిరించి బహుజన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. మహానుభావులను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతులు, గౌడ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**బోథ్,ఆగస్టు 18, సూర్య మేజర్ న్యూస్ :**

రెవెన్యూ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిని బోథ్ సీఐ వెంకటేశ్వర రావు, ఎస్ఐ సాయిలు సోమవారం అరెస్ట్ చేశారు. పోలీసులు




తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పట్టణానికి చెందిన మామిడాల సతీష్ అనే వ్యక్తి రెవెన్యూ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని సంపత్ నాయక్ తండా, పార్డీ బి, టివిటి గ్రామాలకు చెందిన పలువురు యువకుల నుండి రూ.5,50.000 వరకు వసూలు చేసాడు. తమకు ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్న వ్యక్తిని బాధితులు పలుమార్లు అడగగా ఆయన దాటవేసే ధోరణిని ప్రదర్శించారని, తాము మోసపోయామని భావించిన బాధితులు బోథ్ పోలీసు స్టేషన్ లో మామిడాల సతీష్ పై ఫిర్యాదు చేశారు. బాధితుల పిర్యాదు మేరకు దర్యాప్తును ప్రారంభించిన బోథ్ పోలీసులు సోమవారం నిందితున్ని అరెస్టు చేశారు. ఇంకా ఎవరైనా ఇతని చేతిలో మోసపోయి ఉంటే పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయాలని వారు కోరారు.

## జిల్లా ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులకు ఘనంగా సన్మానం

**మందమర్రి, ఆగస్టు 18, సూర్య మేజర్ న్యూస్.**

ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన అప్పసు రామన్న, ప్రధాన కార్యదర్శి పోతరవేణి శ్వాస తిరుపతి, కోశాధికారి ముక్కెర శ్రీనివాస్ లను మందమర్రి అంగడి బజార్ శ్రీ శివ కేశవ ఆలయంలో ఆలయ కమిటీ ఆద్వర్యంలో వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు & మందమర్రి పాత బస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్ అధ్యక్షతన సోమవారం అంగడి బజార్ ఏరియా శ్రీ శివ కేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారిని ఆలయ కమిటీ తరపున శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివ కేశవ సంజీవ





దేవాలయం మందమర్రి అంగడి బజార్ అధ్యక్షులు రంగ భూమయ్య, గౌరవ అధ్యక్షులు రాచర్ల రవికుమార్, ప్రధాన కార్యదర్శి రాచర్ల గణేష్, కోశాధికారి గడ్డం రామన్న, కమిటీ సభ్యులు. బట్టు నారాయణరెడ్డి, రంగ గురువయ్య, కేశెట్టి సత్తయ్య, ఆలయ పూజారి దిలీప్ శుక్ల, ఫోటో & వీడియో గ్రాఫర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆదేపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, సిహెచ్ రవి, కుటుంబ భరోసా ఇంచార్జ్ నూనె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు భారీ వర్షాల కారణంగా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ

**మావల,ఆగస్టు18చ సూర్య మేజర్ న్యూస్**

వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, నీటిబారిన వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. అందువల్ల ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది మరిగించి చల్లార్చిన లేదా శుద్ధి చేసిన నీరు మాత్రమే తాగాలని, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూడాలి. కూలర్లు, టైర్లు, డబ్బాలు తరచుగా శుభ్రం చేయాలని దోమల కాటు నివారణకు మస్కిటో నెట్స్, రిపెలెంట్స్ వాడాలి. పూర్తి బట్టలు ధరించాలి. వర్షపు నీటిలో ఆడరాదని బయట పాడైపోయిన ఆహారం తినరాదని తాజాగా వండిన వేడి ఆహారం మాత్రమే తీసుకోవాలని జ్వరం, వాంతులు, విరేచనాలు, కళ్లలో పసుపు, శరీర నొప్పులు ఉంటే సమీప ప్రభుత్వ ఆసుపత్రి / పీహెచ్సి / సి హెచ్ సి ను సంప్రదించాలని. స్వయంగా మందులు వాడరాదని అలాగే అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని తెలిపారు.

## ఎమ్మెల్యే హౌస్ అరెస్ట్

**చింతలమానేపల్లి, ఆగస్టు 18, సూర్య మేజర్ న్యూస్**

ఫారెస్ట్ ఆఫీస్ ముట్టడి పిలుపు పై పిలునిచ్చిన సందర్భంగా చింతలమానేపల్లి మండల బీజేపీ నాయకుల అక్రమ అరెస్టు చేసిన పోలీసులు కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలింపు.. సోమవారం ఉదయం 5 గం లకు అరెస్ట్ చేసి కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయినా వారిలో భాజపా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎలముల మల్లయ్య, మాజీ సర్పంచ్ చౌదరి నానయ్య, మాజీ ఎంపిటిసి చౌదరి కల్పన రంగన్న, సత్పుతే తుకారాం, నాగపూరి మోహన్, మాజీ ఎంపిటిసి చాప్లే రోజా సుధాకర్, కొంపరి రమేష్, దేశ్ముఖ భద్రేశ్వర్, దొంగ్రె నానాజీ, తదితరులు ఉన్నారు. ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.



## భైంసాలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**భైంసా టౌన్,ఆగస్ట్ 18,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర పోరాటానికి సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో భైంసా పట్టణ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు పెండపు కాశీనాథ్, కార్యదర్శి తాలోడ్ శ్రీనివాస్, తెలంగాణ గౌడ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉన్నారు.



# స్వర్ణ ప్రాజెక్టు సందర్శించిన

## జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**సారంగాపూర్,ఆగస్టు 19, సూర్య మేజర్ న్యూస్**

స్వర్ణ ప్రాజెక్టును సోమవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల సందర్శించారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా స్వర్ణ జలాశయం నీటిమట్టం పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు పరిధిలో భద్రతా చర్యలు తదితర అంశాలపై ప్రాజెక్టు అధికారులతో సమీక్షించారు.ప్రాజెక్టు నుండి నీటిని దిగువకు వదులుతున్న సందర్భం లో ప్రజలను అప్రమత్తం చేయాలని,మత్స్యకారులు, పశువుల కాపరులు,ప్రాజెక్టు పరివాహక



ప్రాంతాలలో నివసించే ప్రజలు ప్రాజెక్టు వైపు వెళ్లకుండా అధికారులు చూడాలని,ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.అత్యవసర సమయాలలో రెస్పాన్స్ టీమ్ ల ను సిద్ధంగా ఉంచి ప్రజలకు అండగా నిలవాలని ఆమె అధికారులను ఆదేశించారు. వర్షపాతం పెరిగే అవకాశం ఉన్నందున జలాశయం మట్టాన్ని సమయ అనుకూలంగా పర్యవేక్షించాలని ఆమె సూచించారు.ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్న ప్రాంతాలలో పెట్రో కార్లు ఏర్పాటు చేసి సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచాలని ఆమె ఆదేశించారు.జామ్ గ్రామం నుండి సారంగాపూర్ వెళ్లే మార్గంలో రోడ్డు కోతకు గురి కావడంతో అధికారులతో మాట్లాడి రోడ్డును పునర్ నిర్మించాలని కోరారు. ఆమె వెంట నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీన,నిర్మల్ గ్రామీణ ఇన్స్పెక్టర్ కృష్ణ,సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్,డిఈ శ్రీనివాస్, ఏఈ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## హిందూ సమాజాన్ని చీల్చే కుట్రలో బాగంగా మార్వాడి గో బ్యాక్ నినాదం

### - సామాజిక ఉద్యమకారుడు గుడికందుల రమేశ్

**మందమర్రి, ఆగస్టు 18, సూర్య, మేజర్ న్యూస్.**

హిందూ సమాజాన్ని చీల్చే కుట్రలో బాగంగా మార్వాడి గో బ్యాక్, గుజరాతీ గో బ్యాక్ ప్రచార నినాదం తెరమీదకు తెస్తున్నారని సామాజిక ఉద్యమకారుడు గుడికందుల రమేశ్ సోమవారం ఒక ప్రకటనలో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్వాడీలు హిందూ మతానికి అనుకూలంగా ఉంటున్నారనే కారణంతో ఒక పద్ధతి ప్రకారం కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. దేశ పౌరులందరికీ ఏ ప్రాతంలోనైన వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. గో బ్యాక్ నినాదం వెనుక ఎదో కుట్ర దాగి ఉందని, కాబట్టి ప్రజలు, యువకులు, విద్యార్థులు ఈ కుట్రలో భాగస్వాములై నష్టపోవద్దని సూచించారు. తెలుగాణ ప్రాంతం గంగా, జమున, తెహజీబ్ కు ప్రతీక అన్నారు. ఇక్కడ కులం, మతం, ప్రాంతం అనే వైరుధ్యాలు, వైషమ్యాలు లేవన్నారు. ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకొని ఆదరించిన గొప్ప సంస్కృతి, చరిత్ర కలిగిన నేల తెలంగాణ అని అన్నారు.

## పోడు రైతుల కొరకు పోరాటం తప్పదు

### - సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి

**కాగజ్నగర్, ఆగస్టు 18 , సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం కాగజ్నగర్ అటవీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబును గృహనిర్బంధం చేసిన కాగజ్ నగర్ పోలీసులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడికక్కడ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు , పోడు రైతులను అరెస్టు చేసి వందలాది కిలోమీటర్ల దూరంలో వారిని వేరువేరు పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని ఆరోపించారు. వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేయాలని, శాంతియుత నిరసనకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పోడు రైతులతో కలిసి ఫారెస్ట్ అధికారులపై ఉద్యమాన్ని తారా స్థాయికి తీసుకెళ్తామని, ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు, ఫారెస్టు అధికారులు కూడ బలుక్కుని పోడు భూములు గుంజుకోవాలని చూస్తున్నారని, వారి ఆటలు సాగవని ఆయన అన్నారు.




## భారీ వర్షాల నేపథ్యంలో

# ప్రజా రక్షణ చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజా రక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని తాండూర్ మండలంలోని బోయపల్లి గ్రామంలోని ఎస్.సి.





కాలనీ, మండల కేంద్రంలోని రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్, నర్సాపూర్ ప్రాంతంలోని చెక్ డ్యామ్ ల వద్ద పరిస్థితులను బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, తాండూర్ మండల తహశిల్దార్ జ్యోత్స్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వాగులు, నదులు ఉధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలను, వాహనదారులను అటువైపుగా వెళ్లకుండా పోలీసు శాఖ సమన్వయంతో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని, రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్న ప్రాంతాలలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా, వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నామని, తెలిపారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజల తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, జిల్లాలో 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, రక్షణ పరికరాలతో తక్షణ సహాయం కోసం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాడీలో భారీ వర్షంతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### - రైతులకు నష్టపరిహారం అందేల ప్రభుత్వాన్ని కోరుతా

**నేరడిగొండ ఆగస్టు 18 సూర్య మేజర్ న్యూస్**

గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించి పరిశీలించారు. తలమడుగు



మండలంలోని పూజారి గ్రామంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గ్రామంలో ని పంట పొలాలను పర్యటించి పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందే వరకు రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భరోసా ఇచ్చారు. రైతులు ధైర్యంగా ఉండాలని కోరారు అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ తరపున ప్రభుత్వంతో కొట్లాడి ఎకరాకు 25 వేల నష్ట పరిహారం అందేలా డిమాండ్ చేస్తామని అన్నారు. ఈ పర్యటనలో మండల నాయకులు కార్యకర్తలు రైతులు ఉన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో జరిగిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**నేరడిగొండ,ఆగస్టు 18 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో గల కేజీబీ పాఠశాలలో నిర్వహించిన బంజరా తీజ్ ఉత్సవాలకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలతో కలిసి తీజ్ తెంపి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి బంజారా సాంప్రదాయ పాటలపై ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ ఆనందంగా పండుగను జరుపుకోవాలని సాంప్రదాయాలను కాపాడాలని తెలియజేశారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థి నులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు రాథోడ్ సజన్ తుల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, శివారెడ్డి,దేవేందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్, జాదవ్ మహేందర్, సాబ్లే ప్రతాప్, సాబ్లె సంతోష్, మేర్సింగ్ , తదితరులు పాల్గొన్నారు.



## మందమర్రిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు

**మందమర్రి, ఆగస్టు 18, సూర్య మేజర్ న్యూస్.**

నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన యోధుడు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మందమరి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి గౌడ కులస్తులు పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మడిపల్లి వెంకటేశ్వర్ గౌడ్ లు మాట్లాడుతూ బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, పీడిత జనుల కోసం బహుజనుల ఆత్మ గౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, అలాగే బీసీ కార్పొరేషన్ చైర్మన్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గౌడ సోదరులు పెద్ద ఎత్తున జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కిలాస్పూర్ గ్రామంలో 1650 లో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గోల్కొండ కోట నేలిన తొలి బహుజన మహారాజు అని 12 మందితో ప్రారంభించి 12000 మంది సైన్యాన్ని తయారుచేసి మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన గొప్ప వీరుడు, పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. రాజ్యాంగం చట్టాలు లేని రోజుల్లోనే ప్రజల హక్కుల కోసం ఎదిరించి నిలబడిన వీరుడు పాపన్న గౌడ్ అని ఆయన మన తెలంగాణలో పుట్టడం మనందరికీ గర్వకారణమని అన్నారు. సామాజిక రాజకీయ సమానత్వం కోసం కృషిచేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ కనకయ్య గౌడ్, బుర్ర ఆంజనేయులు గౌడ్, మడ్డి వేణు గోపాల్ గౌడ్, పోతునూరి ప్రభాకర్ గౌడ్, బండి శంకర్ గౌడ్, కత్తి నరసయ్య గౌడ్, నోముల వెంకన్న గౌడ్, దూలం రవి గౌడ్,వడ్లకొండ రంజిత్ గౌడ్, నోముల పోచ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, గుడిసెల శంకరయ్య, పంజాల రాజయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జగదీష్ గౌడ్, రాజ్ కుమార్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణిచేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**నేరడిగొండ ఆగస్టు 18 సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అనిల్ జా దవ్ పంపిణీ చేశారు. బజార్ హత్నూర్ మండలం లోని గులాబ్ తాండ గ్రామానికి చెందిన ఆడే సుభాష్ కు రూ. 67,500, అలాగే తాంసి మండలంలోని పాలోడి గ్రామానికి చెందిన సిరి కుడ విద్యకు రూ. 12000, జక్కుల సునీల్ కు 7000 అలాగే తలమడుగు మండలంలోని కురుపుల భీమేశ్వరికి రూ. 60,000 మరియు ఇచ్చోడ మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ ముజాహిద్ కు రూ. 60000 గల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జాదవ్ విద్యాసాగర్, రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ప్రతాప్, సుధీర్ రెడ్డి, సురేందర్ ఆసిఫ్ తదితరులు ఉన్నారు.